'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

జననేత జైత్రయాత్ర

ఒక్కడు.. ఒకే ఒక్కడు.. కదిలాడు.. కదం తొక్కాడు. కదనశంఖం పూరించాడు. తెగించి కొట్లాడి తెలంగాణ తెచ్చినవాడు.. అభివృద్ధి పథంలో అంచెలంచెలుగా అగ్రస్థాయికి నడిపించినవాడు. రెండు విడుతల పరిపాలన దిగ్విజయంగా సాగించి మూడో విడుతకు లంఘిస్తున్నవాడు. ఒక్కడు.. ఒకే ఒక్కడు.. కేసీఆర్. ఈ మూడక్షరాల మంత్రం ఇప్పుడు తెలంగాణ జనం గుండెల్లో మార్మోగుతున్నది. ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడ జనసంద్రాలు స్వాగతిస్తున్నాయి. ఎన్నికల సభలా? విజయోత్సవ సభలా? అని అబ్బురపరుస్తున్నాయి. సీఎం కేసీఆర్ శరపరంపరగా పాల్గొంటున్న ప్రజా ఆశీర్వాద సభలకు జనం ఉబికివస్తున్నారు. గులాబీ జెండాల రెపరెపల నీడన జనసునామీ పోటెత్తుతున్నది. సభా ప్రాంగణాలు చాలక జనం చెట్లు, మిద్దెలు ఎక్కి మహానేత మాటలను రిక్కించి వింటున్నారు. హర్షాతిరేకాలతో జయజయధ్వానాలు చేస్తున్నారు.

ఎన్నికల యుద్ధాలు కేసీఆర్‌కు కొత్త కాదు. ప్రత్యర్థులను చిత్తు చేసి విజయాన్ని ముద్దాడటం తనకు వెన్నతో పెట్టిన విద్య. ఎన్నికలను ఉద్యమరూపంగా మలిచిన అపూర్వ అనుభవం తనది. ఓటు పోటుతో ఉద్యమాన్ని ముమ్ముందుకు నడిపించిన అపురూప వ్యూహ రచన తనది. స్వరాష్ట్ర సాధన తర్వాత ఒకటికి రెండుసార్లు ఓటర్లతో జేజేలు చెప్పించుకున్న ఘనత జనహృదయ విజేత సొంతం. అయినా ఇంకా సాధించాల్సింది చాలా ఉన్నదంటూ వినమ్రంగా ప్రజల ఆశీర్వాదం కోరుతున్నారు. ఇవాళ తెలంగాణ నిండుకుండ. బంగారు కొండ. స్వయం సమృద్ధి సాధించిన రాష్ట్రంపై స్వార్థపరశక్తులు కన్నువేశాయి. ఒక్క చాన్స్ అంటూ చొంగలు కారుస్తూ ప్రదక్షిణలు చేస్తున్నాయి. కానీ ఈనగాచి నక్కలపాలు చేస్తామా? అభివృద్ధి పరుగులకు బ్రేకులు పడకుండా చూసుకోవాల్సిన తరుణం. పచ్చబడిన తెలంగాణను ముక్కలు కోసి పంచుకుందామని, మూలస్తంభాలైన నీళ్లు, నిధులు, నియామకాల నినాదాలకు తూట్లు పొడవాలని కొందరు చూస్తున్నారు.

ధరణిని బంగాళాఖాతంలో పారేస్తామని, రైతు ఉచిత కరెంటు గంటలను కుదిస్తామని పేలుతున్నారు. అసత్య ప్రచారాలతో జనాన్ని గోల్‌మాల్ చేయాలని చూస్తున్నారు. వందలాది తెలంగాణ బిడ్డల ఉసురు తీసినపార్టీ 'ఒక్కచాన్స్' అంటూ ఎక్స్‌ట్రా వేషాలు వేస్తున్నది. మతం తప్ప ప్రజల సంక్షేమం పట్టని మరో పార్టీ నీడల్లో తచ్చాడుతున్నది. తెలంగాణ అస్తిత్వం పొడగిట్టని శక్తులతో చేతులు కలిపి దొంగదెబ్బ తీసేందుకు చాటుమాటు చీకటి ఒప్పందాలకు తెగబడుతున్నాయి. ఇది దీక్షా సమయం.. పరీక్షా సమయం. తెలంగాణ ప్రజలు అస్తిత్వ పోరాటంలోనే కాదు ఓటు ఒడుపుగా విసిరే చాకచక్యంలోనూ రాటుదేలారు. శత్రుమిత్ర జ్ఞానం కలవారు. ఎవరు జనహితులో, ఎవరు ప్రజా ద్రోహులో వారికి ఎరుకే. ఆ ఎరుకతోనే వారు ఒకటికి రెండుసార్లు గులాబీదండును గుండెపై నిలుపుకొన్నారు. మూడోసారి అందుకు సిద్ధమవుతున్నారనడానికి దిగ్విజయంగా సాగుతున్న సీఎం కేసీఆర్ ఎన్నికల సభలే సాక్షి.

చర్చించండి, ఆలోచించి ఓటు వేయండి

గోసుల శ్రీనివాస్ యాదవ్
98498 16817

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, ప్రజాస్వామ్య పరిణతిని ప్రదర్శించి ఓటు వేయాలె. ఏ దేశంలో ఈ విధంగా జరుగుతున్నదో ఆ దేశాలు మంచిగ ముందుకుపోతూ ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతుల్లో ఉండే ఆయుధం ఒకటే ఒకటి ఓటు. మంచివాళ్లను గెలిపిస్తే మంచి ప్రభుత్వం ఏర్పడుతది. ఆ ఓటు మీ తలరాతను మారుస్తది. ఐదేండ్లకు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తది. అందుకే జాగ్రత్తగా ఓటు వేయాలె. ఓటు ప్రజల చేతిలో 'వజ్రాయుధం'. నేను చెప్పిన మాటలు మీ మీ గ్రామాలకు పోయిన తర్వాత పెద్దలతో చర్చించి నిజానిజాలు తేల్చాలె. చర్చించండి, ఆలోచించి ఓటేయండి. ఇది ఎన్నికల బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పున్న మాటలు.

ప్రజలు మంచీ చెడు, తప్పు ఒప్పు ఆలోచించకూడదని నేటి సాధారణ రాజకీయ నాయకులు కోరుకుంటారు. తామేం చేసినా సరే, జనం బుర్ర లేకుండా పడి ఉండాలని భావిస్తారు. అంతే తప్ప తమ మంచి పనులతో ప్రజలను మెప్పించడానికి ప్రయత్నించరు. కానీ, కేసీఆర్ మాత్రం ఇందుకు భిన్నమైన నాయకుడు. తాను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఏమి చేసి పెట్టారో కేసీఆర్ తమ బహిరంగ సభల్లో ప్రజలకు విడమరిచి చెప్తున్నారు. సభకు వచ్చిన ప్రజలు తమ గ్రామాలకు వెళ్లిన తర్వాత తోటి వారితో చర్చించుకోవాలని సూచిస్తున్నారు. 'మీరు ఆలోచించండి, మీరు చర్చించుకోండి' అని చెప్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్. ఆయనకు ప్రజల విజ్ఞప్తిపై గౌరవం ఉన్నది.

కేసీఆర్‌కు పదవులంటే ప్రజలను దోచుకునే మార్గం కాదు. ఎన్నోసార్లు పదవులను త్యాగం చేశారాయన. ఆయనకు రాజకీయం అంటే ప్రజా సేవకు సాధనం. తాను సాధారణమైన రీతిలో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించిన నాయకుడు కనుకనే, ప్రజలకు ఆలోచించండి, చర్చించుకోండని ధైర్యంగా చెప్తున్నారు. కేసీఆర్ నేటి పతన రాజకీయాలకు భిన్నమైన నేత. ప్రజలు డబ్బుకు, మద్యానికి బానిసలై ఓట్లు వేయాలని కోరుకునే బాపతు నాయకుడు కాదు. ప్రజలకు ఆలోచించడం అలవాటు చేస్తే, మంచి చెడూ నిర్ణయించుకునే విజ్ఞతను తట్టిలేపితే రాజకీయాల స్వరూప స్వభావాలు మారిపోతాయి. అదే కేసీఆర్ కోరుకుంటున్నది. బావనో, బామ్మర్దో ఇంకెవరో చెప్తే తలూపి ఓటేయవద్దని మీ జీవితానుభవాన్ని బట్టి ఏ పార్టీ చేసిందో బేరీజు వేసుకొని చూసి ఓటేయమని ప్రజలకు హితవు చెప్తున్నారాయన.

తాను చేసిన పనులు చెప్పి ఓట్లు అడుగగలిగే దమ్మున్న ఏకైక నాయకుడు కేసీఆర్. అందువల్లనే ఆయన ఇతర పార్టీలకు తమకు గల తేడాను గుర్తించమంటున్నారు. బీఆర్ఎస్ ఏం చేసిందో గత తొమ్మిదేండ్లుగా మీరు చూస్తున్నారు. మరి కాంగ్రెస్ చేసిందేమిటి అని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నా సరే, బలవంతంగా తెలంగాణను ఆంధ్రాతో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీయే. మేం విడిపోతామంటే 1969లో విద్యార్థులను కాల్చిచంపింది కాంగ్రెస్ పార్టీయే. తాను ప్రాణాన్ని పణంగా పెట్టి ఉద్యమిస్తే, తెలంగాణ ఇస్తామని పార్లమెంటులో ప్రకటించి కూడా మాట తప్పింది కాంగ్రెస్ నాయకులే. వందలాది మంది యువకులను బలిగొన్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణకు చేసిన ద్రోహం గురించి చెప్తూనే, దేశానికి ఏం చేయలేదనే వాస్తవాన్ని కూడా ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏండ్లు దాటిన తర్వాత దేశం ఈ దుస్థితిలో ఉన్నదంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులే అని స్పష్టంగా చెప్తున్నారు. నాటినుంచే కాంగ్రెస్ పార్టీ దళితుల అభ్యున్నతికి పాటుపడితే, ఇవాళ దళితబంధు పెట్టవలసిన అవసరం ఉండేదా అని కూడా ఆయన చెప్తున్నారు. డెబ్బై ఏండ్లలో ఇతర పార్టీలు సాధించనిది తాను తొమ్మిదేండ్లలో చేసి చూపించానని ప్రజలకు వివరిస్తున్నారు.

'ఇతర పార్టీలు ఎలా ఉన్నాయో, ఎటువంటివో చూడాలె... ఆ పార్టీ నడవడిక ఎటువంటిది, రైతుల గురించి ఏం చేస్తరు, పేద ప్రజల గురించి ఏం చేస్తరు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకుపోవడానికి ఏమేం వ్యూహాలు చేస్తరనేది ఆలోచన చేయాలె. ఏ పార్టీ చరిత్ర ఏమిటో తెలుసుకోవాలె.. కాంగ్రెస్ ఇన్నేండ్లు ఏం చేసిందో ఆలోచించాలె. మళ్లా దళారీలు, పైరవీకార్ల పెత్తనం రావద్దు. బీఆర్ఎస్ ఏం చేసిందనేది మీ కండ్ల ముందున్నది' అని కేసీఆర్ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ప్రజల చైతన్యం ఆధారంగానే తాను ఓట్లు తెచ్చుకోవాలని కేసీఆర్ భావిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల గత్తర రాజకీయాలకు, కేసీఆర్ ప్రజలతో సాగిస్తున్న సంభాషణకు ఉన్న తేడాను ప్రజలు ఇప్పటికే అర్థం చేసుకున్నారు.

> ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి పతన రాజకీయాలకు భిన్నమైన నాయకుడు. రాజకీయాలను పునర్నిర్వచించిన రాజనీతిజ్ఞుడు. ప్రజలు తమకు తాము పాలించుకోవడం అలవాటు చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. చెప్పుడు మాటలు వినకుండా ప్రజలు తమ జీవితానుభవాన్నుంచి నిర్ణయాలకు రావాలి. అది ప్రజలకు అలవాటు చేయాలి. దీని వల్ల భవిష్యత్తు తరాల కోసం ఉత్తమ రాజకీయాల బాట వేసినట్లవుతుందనేది కేసీఆర్ ఆలోచన. ఎన్నికల సంగతెట్లా ఉన్నా, కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలన దేశ చరిత్రలోనే అసాధారణమైనదని కొందరు ఇతర పార్టీల నాయకులు కూడా లోపాయికారిగా అంగీకరిస్తున్నారు. ఈ విషయంలో ప్రజల ముందుకు వెళ్లి మాట్లాడటం తమకు కష్టంగా ఉన్నదని వారంటున్నారు.

రాజకీయ అవినీతిని అంతంజేసి ఉత్తమ రాజకీయాలను ప్రవేశపెట్టడానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. ఒకప్పుడు గ్రామస్థాయిలో కూడా దళారీ రాజకీయ వర్గం ఉండేది. వీరు ఆయా పార్టీల కార్యకర్తలుగా, చోటా నాయకులుగా చెలామణి అయ్యేవారు. బోగస్ రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయించడం మొదలైన పైరవీలతో మంది మీద పడి బతికేవారు. కేసీఆర్ ఈ పైరవీకారులకు, దళారీలకు స్థానం లేకుండా చేశారు. పనిచేసుకొని బతుకాలె తప్ప ప్రజలను దోచుకొని కాదని స్పష్టం చేశారు. పింఛన్లు, రైతుబంధు మొదలైన పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. దీంతో ఈ దళారీ వర్గానికి కడుపు మంటగా ఉన్నది. వీరంతా కేసీఆర్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయవచ్చు. కానీ ప్రజలు వీరి మాటలు నమ్మి మోసపోయే అమాయకులు కారు. పూర్వం సర్పంచ్ అయితే నిధులు తెచ్చుకోవడం, నీకిన్ని, నాకిన్ని అన్నట్టుగా నాకివేయడం అలవాటుగా మారింది. కానీ, కేసీఆర్ వచ్చిన తర్వాత చెట్లు పెంచడం, పరిశుభ్రత పాటించడం మొదలుకొని అనేక బరువు బాధ్యతలను నెరవేర్చవలసి వస్తున్నది. ఇది కొత్త అలవాటు కనుక కొందరు సర్పంచ్‌లకు కష్టంగానే ఉన్నది. కానీ కాలక్రమేణా ఇటువంటి బరువు బాధ్యతలు చేపట్టి ప్రజాసేవ చేసేవారే సర్పంచ్ పదవులకు ముందుకువస్తారు. గ్రామస్థాయిలో పైరవీకారులు పోయిన తర్వాత ఏర్పడే శూన్యంలో కొత్త రాజకీయ సంస్కృతి అలవరుచుకున్న కొత్త తరం నాయకత్వం అవతరించి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదుగుతుంది. అప్పటివరకు కేసీఆర్ ప్రయోగం ఫలించే వరకు ప్రజలు వేచిఉండాలి. కేసీఆర్‌ను ప్రజలు నిలబెట్టుకోవాలి.

పాలకులు ప్రజలకు జవాబుదారులుగా ఉండటం ప్రజాస్వామ్య ప్రాథమిక లక్షణం. పాలకులు తాము చేసింది, ఏం చేయబోతున్నదీ ప్రజలకు చెప్పుకోవాలి. ఎన్నికల ఉద్దేశం అదే. కానీ, ఇతర పార్టీల నాయకులు ఈ ప్రజాస్వామ్య మౌలిక సూత్రాన్ని విస్మరించి పరస్పర దూషణలకు దిగడమే ఎన్నికల ప్రచారం అనుకుంటున్నారు. కేసీఆర్ మాత్రం తాను రెండు పర్యాయాలలో చేసిందేమిటో ప్రజలకు విడమరిచి చెప్తున్నారు. తన పరిపాలన తీరుతెన్నులపై తోటి ప్రజలు చర్చించుకోవాలని మరీ మరీ చెప్తున్నారు. ప్రతి బహిరంగ సభలో కేసీఆర్ ఈ విషయాన్ని మరింత దృఢంగా చెప్పడానికి కారణం– ప్రజలకు పాలకుల పనితీరుపై ఆలోచించడం, చర్చించుకోవడం అలవాటు చేయాలనే. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించాలి. ఆలోచించాలి, తోటివారితో చర్చించుకోవాలి. విజ్ఞతతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలి.

(వ్యాసకర్త: డైరెక్టర్, టీ కేసీఆర్ సెంటర్)

ఎక్కడివీ ధగధగలు?

ఒకప్పుడు తెలంగాణ అంటే చీకటి ప్రపంచమే. నాటి ప్రభుత్వాలు రోజూ కొంతసేపు కరెంటు కట్ చేయడం అనివార్యమని చెప్పుండేవి. రైతులంతా వచ్చిన కరెంటునే ఉపయోగించుకుందామని సిద్ధమైపోయేవారు. అయితే దానికి కూడా ఒక నిర్దేశిత సమయం లేదు. క్రమంగా ఎప్పుడు కరెంటు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని అనిశ్చిత స్థితి ఉండేది. రైతుల దాకా ఎందుకు? సామాన్య జనాలు సైతం ఏం చేయాలో తెలియని స్థితి. నిట్టూర్పులు తప్ప వేరే మార్గం లేని దయనీయమైన పరిస్థితి అది.

డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు
9676096614
పి.విజయేందర్‌రావు
98660 43441

ఉద్యమం కొత్తబాటలు వేసింది. రాష్ట్రం సాకారమైంది. కరెంటు కష్టాలకు మనం క్రమంగా తిలోదకాలిచ్చేశాం. ప్రత్యేక రాష్ట్రోద్యమం జరిగే నాటికి విద్యుత్తు వ్యవస్థాపక సామర్థ్యం కేవలం 7,778 మెగావాట్లు ఉండేది. ఇప్పుడైతే ఈ సామర్థ్యం 19,464 మెగావాట్లు. రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం మరో 6 నెలల్లో పూర్తికాబోయే యాదాద్రి పవర్ ప్లాంట్‌లో 4,000 మెగావాట్లు ఉత్పత్తి జరుగుతుంది. ఎన్టీపీసీ 1,600 మెగావాట్ల ఉత్పత్తి మొదటి ఫేస్ ఒక నెలలో ఆవిష్కరణ కాబోతున్నది. సాంకేతిక నిపుణుల అంచనా ప్రకారం రాష్ట్రంలో మరొక 800 మెగావాట్ల ఉత్పత్తి శక్తి కలిగిన సింగరేణి పవర్ ప్లాంట్ మరో ఆరు నెలల్లో వెలుగు చూడనున్నది. రాబోయే 6 నెలల కాలంలో రాష్ట్రం ఇంకా అదనంగా 6,400 మెగావాట్ల ఉత్పత్తి అంచనా మీద ఉంది. దీనితో రాష్ట్రంలో వ్యవస్థాపక ఉత్పాదక శక్తి 25 వేలకు పెరుగనున్నది. రాష్ట్ర సాధన కాలంలో 74 మెగావాట్లు ఉన్న సోలార్ శక్తి స్థాయి ఇప్పుడు 6,106 పెరిగింది. అధికారిక అంచనా ప్రకారం ఇప్పుడు చెప్పుకొన్న ప్లాంట్స్ అన్నింటి ఆవిష్కరణ జరిగితే మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణ రూపొందుతుంది. ఇతర రాష్ట్రాలకు పవర్ అమ్మే శక్తి కలిగిన రాష్ట్రంగా అవతరించే అవకాశాలూ కనబడుతున్నాయి. రాష్ట్రం ఏర్పడ్డాక జెన్కో ఏర్పాటు చేసిన 240 మెగావాట్ల జూరాల జల విద్యుత్తు ప్లాంటు, 120 మెగావాట్ల పులిచింతల జలవిద్యుత్తు ప్లాంట్, అదేవిధంగా 600 మెగావాట్ల కేటీపీపీ–II , 800 మెగావాట్ల కేటీపీఎస్–VII, 1,080 మెగావాట్ల బీటీపీఎస్ మన విద్యుత్తు ఇనుమడింపులకు గొప్ప సంకేతాలు.

2014లో తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో 2,700 మెగావాట్ల కరెంటు లోటు ఉండేది. 60 ఏండ్ల సంయుక్త రాష్ట్రంలో తెలంగాణ బొగ్గు, నీరు అక్రమంగా తరలించబడ్డాయి. పవర్ ప్లాంట్ల నిర్మాణం వేరే ప్రాంతాల్లో ఎక్కువగా జరిగింది. తెలంగాణ ఏర్పడేనాటికి 7,778 మెగావాట్ల స్థాయి మాత్రమే తెలంగాణకు ఉండేది. 1,196 కిలోవాట్స్ మాత్రమే తలసరి విద్యుత్తు వినియోగం జరిగేది. విద్యుత్తు సబ్ స్టేషన్ల నిర్మాణం, పవర్ లైన్ల ఏర్పాటు అవసరానికి సరిపోని దుస్థితి ఉండేది. ఫలితంగా విపరీతమైన పవర్ కటింగ్స్ ఉండేవి. వ్యవసాయానికి ఏర్పాటుచేసుకున్న మోటర్స్, ట్రాన్స్‌ఫార్మర్లు తరచుగా కాలిపోయేవి. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు మూలంగా నిలిచిన వ్యవసాయం కుదేలైపోతుండేది. విద్యుత్తు మీద ఆధారపడే అనేక పరిశ్రమలు మూతపడేవి. రైతులు ఇతర శ్రామికుల వలసలు నిత్యకృత్యంగా ఉండేవి. ఒక అనిర్వచనీయమైన నిర్వేదం తెలంగాణ రైతును వెంటాడేది. ఎవరో ఆంధ్రకవి అభివర్ణించినట్టు తెలంగాణ 'చీకటి ఖండం' అనే మాటలకు నిజంగానే ప్రతిరూపంగా ఉండేది.

గత తొమ్మిదేండ్ల నుంచి ఈ పరిస్థితి క్రమంగా మారుతూ వస్తున్నది. రాష్ట్రంలో విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేయడానికి 97,321 కోట్లు పెట్టుబడి పెట్టింది. గతంలో నిర్లక్ష్యానికి గురైన విద్యుచ్ఛక్తి ఉత్పాదకత, సరఫరా, పంపకం అనే అంశాలపైన ప్రభుత్వం దృష్టి నిలిపింది. ఈ ప్రయత్నాల వల్ల 7,778 మెగావాట్ల స్థాయిలో ఉన్న స్థితి 19,464 మెగావాట్ల స్థాయికి చేరింది. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్, జూరాల జల విద్యుత్తు కేంద్రం, పులిచింతల జల విద్యుత్తు కేంద్రం, తెలంగాణ ప్రభుత్వ హయాంలో పూర్తయ్యాయి. అంతేకాకుండా 48 నెలల్లోనే 800 మెగావాట్ల క్లిష్ట సాధ్యమైన కేటీపీఎస్ జల విద్యుత్తు కేంద్రం నిర్మాణం పూర్తయింది. ప్రతి యూనిట్‌లో 500 మెగావాట్ల ఉత్పాదకత కలిగిన యాదాద్రి పవర్ స్టేషన్ మీద ప్రభుత్వం రూ. 34,400 పెట్టుబడి పెట్టింది. 2023 ముగిసేసరికి ఇది వినియోగంలోకి వస్తుందని నిపుణుల అంచనా.

ఇంకా ప్రభుత్వం విద్యుత్తురంగం బలోపేతానికి అనివార్యమైన అనేక చర్యలు తీసుకుంటుంది. ఉత్పాదక శక్తి మరింత పరిఢవిల్లేలా జాగ్రతలు తీసుకుంటుంది. 400 కేవీ, 220 కేవీ, 132 కేవీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెంచి చూపించింది. హై టెన్షన్ వైర్స్ దీర్ఘంగా విస్తరింపజేసింది. ప్రస్తుతం విద్యుత్తు సరఫరా శక్తి 39,345 మెగావాట్ల వరకు చేరుకుంది. పవర్ సరఫరా విషయంగా ఆధునిక విధానాలని అనుసరిస్తున్న తెలంగాణ దేశంలోనే విద్యుచ్ఛక్తికి ప్రత్యేక రాష్ట్రంగా మారింది. మార్చి 2023 వరకల్లా విద్యుత్తు సరఫరాలో తెలంగాణ 15,497 మెగావాట్ల ఉత్పత్తితో ఒక తిరుగులేని రాష్ట్రంగా నిలిచింది. రాబోయే కాలంలో పెరుగనున్న ఉత్పాదకతకు భూమికగా ఇక్కడ ఐల్యాండ్ సిస్టం కూడా వచ్చింది. విద్యుత్ అంతరాయాలను నిరోధించడానికి Ring Main System కూడా 400 కేవీ, 220 కేవీ 132 కేవీల స్థాయిలో హైదరాబాద్‌లో అమలుకు వచ్చింది.

> తెలంగాణలో నిరంతరం జరిగే నాణ్యమైన పవర్ సరఫరాతో వ్యవసాయ క్షేత్రం స్వర్ణమంజరిగా రూపాంతరం చెందుతున్నది. ఈ తొమ్మిదేండ్లలో వ్యవసాయ ఉపయోగమైన పవర్ సెంటర్ల నిర్మాణం జరిగింది. 2014లో 19.03 లక్షలు మాత్రమే ఉన్న వ్యవసాయ పవర్ కనెక్షన్లు 27.49 పెరిగాయి. ఇంకా అదనపు సెక్టార్లు కలిపి 67 లక్షల విద్యుత్తు సరఫరా కనెక్షన్ల నిర్మాణం జరిగింది. ఇప్పుడు అన్నీ కనెక్షన్లు కలిపి ఒక కోటి డెబ్బై ఎనిమిది వరకు చేరుకున్నాయి.

ఇంకా అనేక ప్రణాళికలతో ముందుకువెళ్తున్న విద్యుత్తు రంగం స్థిరత్వం సాధించాలంటే రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనివార్యం. విద్యుత్తు వల్ల నీరు, నీటి వల్ల వ్యవసాయం, వ్యవసాయం వల్ల రైతు, రైతు వల్ల దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. ఒక్క విద్యుత్తు రంగమే కాకుండా అన్ని రంగాల్లోనూ సాధిస్తున్న అభివృద్ధి మనం గమనిస్తూనే ఉన్నాం. ప్రజల్లో తాత్కాలిక అసంతృప్తి ఏదైనా కలిగి తమ మనసు మార్చుకుంటే అనేక అవాంఛనీయ పరిణామాలు తలెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి మన లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరాలంటే మరొక దఫా బీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలోకి రావాలె. ప్రజల వివేచన ఏ స్థాయిలో పనిచేస్తుందో రేపటి ఎన్నికలే చెప్తాయి.

ఎన్‌సీఆర్‌బీ–2019 ప్రకారం బడుగు బలహీన, దళిత వర్గాలపై దాడులు జరుగుతున్న ప్రధాన రాష్ట్రాలన్నీ బీజేపీ పాలనలో ఉన్నవే. 2014 నుంచి 2023 వరకు దశాబ్ద కాలంలో ఉత్తరభారతంలో దళితులపై అనేక మూకదాడులు జరిగాయి. ఆ దాడులను అడ్డుకోవాల్సిన బీజేపీ నేడు కొత్తగా కుల రాజకీయాలు చేయడం హాస్యాస్పదం. ఎన్నికలు వస్తే చాలు బీజేపీ ఎక్కడాలేని హడావుడి చేస్తుంది. ప్రజలను ఆకాశానికి ఎత్తే హామీలు ఇస్తుంది. అభివృద్ధిపై జరగాల్సిన చర్చను మళ్లించడానికి బీజేపీ ఇలాంటి విధానాలను అవలంబిస్తుంది. ఇందులో భాగంగానే బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ లాంటి అంశాలను ప్రస్తుతం తెరమీదికి తెస్తున్నది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఒక్క తెలంగాణలోనే ఎందుకు ఇలాంటి హామీలు ఇస్తున్నదో, ఇక్కడి ప్రజలను మళ్లీ ఎందుకు మోసం జేయ చూస్తున్నదో అర్థం కావడం లేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దక్షిణాదిలో మత రాజకీయాలు చెల్లవని తెలిసి ఇక్కడ కుల రాజకీయాలు మొదలుపెట్టింది. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన విశ్వరూప సభలో ప్రధాని మోదీ చెప్పిన ఎస్సీ వర్గీకరణ ఈ కుట్రలో భాగమే.

బీజేపీ కుల రాజకీయం

కన్నోజు శ్రీహర్ష
89851 30032

బీజేపీ సాధారణంగా కుల ప్రాతిపదిక రాజకీయాలు చేయదు. అసలు ఆ పార్టీకి వాటిమీద కనీస అవగాహన కూడా లేదు. 1980 దశకంలో మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించి, నేడు బీసీల పట్ల ఎక్కడాలేని ప్రేమ చూపించడం ఏమిటో అంతుచిక్కడం లేదు. ఎస్సీ వర్గీకరణ మీద కనీస అవగాహన లేకుండా ఎలా వర్గీకరిస్తారనేది ఇప్పుడు బీజేపీని ప్రజలు అడుగుతున్న ప్రశ్న. అసలు దేశంలో కులగణన చేయనిది, వర్గీకరణ ఎలా చేస్తారు? ఎస్సీ రిజర్వేషన్‌ను 15 శాతం నుంచి పెంచుతారా లేదా ఇదే కొనసాగిస్తారా అనేది మోదీ సమాధానం చెప్పాలి.

ఎస్సీ వర్గీకరణ అనేది జాతీయ అంశం. అలాంటిదానిపై జాతీయ ప్రణాళిక లేకుండా తప్పుడు హామీలు ఇవ్వడం బీజేపీ నాన్చివేత ధోరణని తెలియజేస్తున్నది. దళితులకు ఎస్సీ వర్గీకరణ ముఖ్యమైన అంశం. కానీ రెండు జాతీయపార్టీలు ఈ అంశంపై యాభై ఏండ్లుగా రాజకీయాలు చేస్తూనే ఉన్నాయి. దేశంలో ఈ రోజు కులగణన చేస్తేనే వర్గీకరణకు అవకాశం ఉంటుంది. నేడు దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే దేశంలో కులగణన తప్పనిసరి. కులగణన చేయాలనీ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టారు. కులగణన ద్వారా ఆర్థిక, సామాజిక, జీవన విధానం తెలుసుకునే అవకాశం ఉంది. బీహార్‌లో కులగణన చేయడం ద్వారా అక్కడి సామాజిక విధానం తెలుసుకోవడంతో 50 నుంచి 65 శాతానికి రిజర్వేషన్ పెంచింది. ఇదేవిధంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తే బడుగు, దళితవర్గాల జీవన విధానం స్పష్టంగా తెలుస్తుంది. కానీ, ఈ రోజు బీజేపీ కేవలం వాటిని రాజకీయానికి వాడుకుంటున్నదే తప్ప కులగణన చేసే ఆలోచన కానీ, ప్రతిపాదన కానీ ఆ పార్టీ దగ్గర లేదు. మరి ఈ కులగణన చేయకుండా దళితుల్లో అనేక కులాల్లో ఉన్న ఆర్థిక, సామాజిక పరిస్థితులను బట్టి ఏ విధంగా ఈ రోజు వర్గీకరణ చేస్తారు? ఏ విధంగా వీరిని వర్గీకరిస్తారు? బీసీలో మాదిరి ఏ, బీ, సీ, డీగా వర్గీకరిస్తారా లేదా ఇంకా ఏమైనా ప్రతిపాదన ఉందా? అంటే అదీ అస్పష్టం.

దళితులకు న్యాయం చేయాలంటే కేంద్రం తక్షణమే కులగణన చేపట్టాలి. ఆ గణాంకాల ద్వారానే ఎస్సీ కులాలను వర్గీకరించవచ్చు. దేశంలో అత్యధిక ఎస్సీ జనాభా కలిగిన రాష్ట్రం యూపీ. అక్కడ కూడా రెండు పర్యాయాలు బీఎస్పీ అధికారంలోకి వచ్చినా ఈ వర్గీకరణ అంశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. వీటన్నింటికీ ప్రధాన కారణం సరైన ప్రణాళిక, నిబద్ధత పార్టీలకు లేకపోవడమే. దళితులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకోవడమే. నేడు బీజేపీ కూడా అదే పని చేస్తున్నది.

> కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ కంటే ముందు ప్రస్తుతం ఉన్న ఎస్సీలకు 15 శాతం నుంచి 20 శాతం రిజర్వేషన్‌ను పెంచాలి. తద్వారా వర్గీకరణ చేసిన కులాలకు మేలు జరిగే అవకాశం ఉంటుంది.

1992 ఇందిరా సహానీ తీర్పును మరోసారి పరిశీలించి రిజర్వేషన్‌ను పెంచాలి. ఈ విధంగా ఒక జాతీయ సమగ్రమైన ప్రణాళిక తీసుకువచ్చినప్పుడే అది సాధ్యమవుతుంది. కొంతమంది నాయకులను మాత్రమే అడ్డం పెట్టుకొని ప్రధాని మోదీ వర్గీకరణ గురించి మాట్లాడటం హాస్యాస్పదం. బడుగు, బలహీన వర్గాలకు బీజేపీ అనుకూలమని, వారు ప్రతి ఎన్నికల ముందు చేసే ఔట్రీచ్ ప్రోగ్రాంలో భాగమే అని చెప్పడానికి మాత్రమే ఇటీవల జరిగిన విశ్వరూప సభ తెలియజేస్తున్నది. కులగణన చేయనిదే వర్గీకరణ అసాధ్యమన్న సంగతి సైతం మోదీకి తెలుసు. ఉదాహరణకు మన రాష్ట్